ఈనాడు బిజినెస్

# ల్యాంకో గ్లోబల్ ఫలితాలు ఆకర్షణీయం

హైదరాబాద్, న్యూస్‌టుడే: ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి ల్యాంకో గ్లోబల్ సిస్టమ్స్ ఆకర్షణీయ ఫలితాలను నమోదు చేసింది. సంచిత నికరలాభం రూ.2.30 కోట్ల నుంచి రూ.9.55 కోట్లకు పెరగ్గా, ఆదాయం 375 శాతం వృద్ధి చెంది రూ.20.35 కోట్ల నుంచి రూ.76.44 కోట్లకు చేరుకుంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలల కాలానికి ఆదాయం రూ.177 కోట్లు, నికరలాభం రూ.21.03 కోట్లు నమోదయ్యాయి. వ్యాపార ప్రణాళికల్లో మార్పు, కొన్ని నూతన చర్యలతో మెరుగైన ఆదాయాలు నమోదు చేయగలిగే స్థితి వచ్చినట్లు ల్యాంకో గ్లోబల్ డైరెక్టర్, సీఈఓ ఆనంద్ స్వరూప్ చెప్పారు.

**వ్యూహాత్మక భాగస్వామ్యం:** అమెరికాలో పబ్లిక్ సర్వీసులు, రక్షణ కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్న కొన్ని సంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలు కుదుర్చుకొని వాటికి అనువైన సేవలు, సొల్యూషన్లు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. చిన్న మధ్యస్థాయి సంస్థలకు (ఎస్ఎంఈ) ఐటీ సేవలు అందించడంపై తాము ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తున్నామని అన్నారు. మూడో త్రైమాసికంలో 250 మందికి పైగా నిపుణులను తీసుకున్నట్లు వెల్లడించారు.